కేసీఆర్ వాయిస్..'ఒక్కటే'నట చాయిస్

రాష్ట్ర కాంగ్రెస్ అగ్ర నేతల జిల్లా నల్లగొండ సభలో కేసీఆర్ కసితీరా స్పీచ్ ఇచ్చారు. పనిలో పనిగా తిట్ల దండకాన్ని వల్లించారు. ప్రజా ఆశీర్వాద సభల్లో ఒక్కోచోట ఒక్కో కొత్త అంశంతో ప్రజల్ని ఆకర్శించే పనిలో పడ్డారు.

ఇల్లెందుల దుర్గాప్రసాద్

ఆపద్ధర్మ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు సరికొత్త సర్వే సారాన్ని నల్లగొండలో గురువారం రాత్రి విడుదల చేశారు. నూరు సీట్లను కాస్తా నూటా పదకొండుకు పెంచేసుకున్నారు. తెలంగాణలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొన్నటిదాకా 100 స్థానాల్లో గెలుస్తామన్నారు. ఇప్పుడు తాజాగా 'నిన్ననే మరో సర్వే రిపోర్టు వచ్చిందం'టూ ఇంకో కబురును తెలియజేశారు. 119కిగాను మజ్లిస్ పార్టీకి 7 వస్తాయనీ, కడమ 112లో 110 టీఆర్ఎస్ వశమవుతాయంటూ ప్రకటించుకున్నారు. అంటే..ఒకే ఒక్క చోట ఇతరులు గెలుస్తారని తేల్చేశారు. ఆ ఒక్కటీ ఎక్కడో కానీ, ఇదెంత వరకు కరెక్టనే చర్చకు తావిచ్చారు. రూలింగ్ పార్టీ అధిపతి తెలిపిన సర్వే ఫలితాల్లోని కచ్చితత్వం, వాస్తవికత, ప్రామాణికం ఏమిటనేది నిజానిజాలను వెతికేలా చేస్తున్నది. మరోవంక సంక్షేమ పథకాలపై తాజా వార్తలను వడ్డిస్తున్నారు. నిజామాబాద్‌లో పింఛను పెంచుతామని చెప్పారు. ఇప్పుడు నీలగిరి నల్లగొండలో లబ్దిదారుల సొంత జాగాల్లోనూ డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టిస్తామంటూ ఊరించారు.

ఎట్లెట్లా..అట్లా జరుగుతుందా?

ఉన్నది ఉన్నట్టు గుర్తు చేసుకోవాలంటే..2014 ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు ఒరిజినల్‌గా వచ్చింది 63 సీట్లే. 119కి గాను 63 మాత్రమే టీఆర్ఎస్ ప్రాతినిధ్యానికి ఓకే చెప్పాయి. అంటే కేవలం 52 శాతమన్నమాట. ఇంకా చెప్పాలంటే ఎలక్షన్ల పరీక్షల్లో అత్తెసరు మార్కులతోనే పాసయ్యారు. ఇదెవరూ కాదనలేని సత్యం. చివరికి గులాబీ దళపతి అయినా సరే! తనకు తానుగానే అదీ పరోక్షంగా చెప్పేశారు. ఏమనీ..అంటే, బీఎస్పీ, వైఎస్ఆర్‌సీపీ తమ పార్టీలో మెర్జ్ అయ్యాయనీ, మజ్లిస్ మద్దతుగా నిలిచందని, కాబట్టే తమ ఎమ్మెల్యేల సంఖ్య నాడు మొదట్లో 75కు చేరి, నిలబడిందని నల్లగొండ మీటింగ్‌లో లెక్కలేశారు. నాడు అంతటి ఉద్యమ ఊపులోనే యావరేజ్ ఫలితాలతో గట్టెక్కిన గులాబీ పార్టీ ఇప్పుడు 111 అసెంబ్లీ సెగ్మెంట్లలో గెలుపు తీరానికి చేరుతామనడం అతిశయోక్తా, కాదా..? అన్నదాని చుట్టే కేసీఆర్ సర్'వే' తిరుగుతున్నది.

బాబోయ్..ఏందదీ..?

ఓట్ల పంట కోసం ప్రజా ఆశీర్వాద సభల పేరిట అవిభాజ్య జిల్లా కేంద్రాలకు వస్తోన్న కేసీఆర్ వాయిస్‌లో వైబ్రేషన్స్ విస్మయం కలిగిస్తున్నాయి. ప్రత్యేక రాష్ట్ర సాధనకు ఆందోళనల రోజుల్లో కేసీఆర్ బండ బూతులతో హోరెత్తించేవారు. ఇప్పుడు తాను ముఖ్యమంత్రిని కదా! ఎట్లా పడితే అట్లా మాట్లాడొద్దు కదా! అంటూనే మళ్లీ నాటి స్టయిల్లో తిట్టిపోస్తున్నారు. రద్దయిన సభలో ప్రతిపక్ష నేత కుందూరు జానారెడ్డి, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ విభాగం అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహా ఏపీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు వంటి లీడర్లకు చీవాట్లు పెట్టే డోస్‌ను అమాంతం పెంచేశారు. 'అట్లా తిడితేనే మాట్లాడినట్టు..' అనుకున్నారో ఏమో? కానీ, నిజామాబాద్ సభలో 'చెంబట్క వాసన..', థూ మీ బతుకులు' లాంటి డైలాగులను వదిలారు. నల్లగొండ సభకొచ్చేసరికి 'సంకనాకుడు' లాంటి పదాలనూ తన ప్రసంగంలో ప్రయోగించారు. సభ్యత, సంస్కారాల గురించీ తానే హితబోధ చేసే ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఈ రేంజ్‌లో చెలరేగడం భిన్నాభిప్రాయాలకు తావిస్తోంది. కాంగ్రెస్, టీడీపీలపై గురిపెట్టిన కేసీఆర్ తక్కిన ప్రజా ఆశీర్వాద సభల్లో మరింతలా చీవాట్ల జోరును అందుకున్నా ఆశ్చర్యంలేదు. యథా రాజా..అన్నట్టు పార్టీలోని తర్వాతి స్థాయి శ్రేణులూ ఇదే తీరున పోతే ఎన్నికల ప్రచారం ఇంకా రొచ్చు రొచ్చు అయ్యే చాన్స్ ఉన్నది. ఇదంతా టీఆర్ఎస్‌కు లాభం చేస్తుందా, చేటు కలిగిస్తుందా..? అన్నది సమీప కాలంలోనే తేలిపోనున్నది.

ఆయుష్ పీజీ వైద్య సీట్ల భర్తీకి నోటిఫికేషన్

- 5 నుంచి 11 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు
- 13న సర్టిఫికేట్ల పరిశీలన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఆయుష్ పీజీ వైద్య సీట్ల భర్తీకి కాళోజీ నారాయణ రావు ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయం గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏఐఏపిజిఈటీ-2018 పరీక్షకు హాజరై అర్హత సాధించిన అభ్యర్థులు దరఖాస్తు వీసీ కరుణాకర్‌రెడ్డి తెలిపారు. ఆయుర్వేదం, హోమియో, యునానీ విభాగాల్లో ఎండీ కోర్సుల్లో చేరాలనుకునే అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 5 నుంచి ప్రారంభమవుతుందని 11న తుది గడువు అని వెల్లడించారు. 13న సర్టిఫికేట్ల పరిశీలన ప్రొఫెసర్ జి.రాంరెడ్డి దూర విద్య కేంద్రం (పీజీఆర్ఆర్‌సీడీఈ), ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్, హైదరాబాద్‌లో ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు సంబంధిత పత్రాలతో హాజరుకావాలని, పూర్తి వివరాలు యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపర్చామని స్పష్టం చేశారు.

KVB Karur Vysya Bank — Smart way to bank — ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

ఎ ఆర్ ఎమ్ బి, 5-8-356 నుండి 362, 3వ అంతస్తు, చిరాగ్ అలీ లేన్, అబిడ్స్, హైదరాబాద్-500001, ఫోన్ నెం.040-23206065

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్ 2002 (యాక్ట్ 54, 2002) ప్రకారం **ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, ఏఆర్ఎమ్ బ్రాంచ్, హైదరాబాద్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సెక్షన్ 13(12) లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత: మెస్సర్స్ విర్చ్యు (Virtue) మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్**, ఎమ్‌సిహెచ్ నెం.1-2-137 నుండి 154, యూనిట్ నెం.306, మినర్వా కాంప్లెక్స్, 2వ అంతస్తు, ఎస్‌డి రోడ్డు, సికింద్రాబాద్-500003, **ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ల పేర్లు : 1) శ్రీ జైన్ హితేష్ రమేష్ కుమార్**, డోర్ నెం.2-3-450, ఫ్లాట్ నెం.303, బ్లాక్ నెం.బి, శ్రీ సాయి రెసిడెన్సీ, నల్లగుట్ట, సికింద్రాబాద్-500003, **2) శ్రీ రమేష్ కుమార్ ఒటర్మల్ జైన్**, డోర్ నెం.2-3-450, ఫ్లాట్ నెం.303, బ్లాక్ నెం.బి, శ్రీ సాయి రెసిడెన్సీ, నల్లగుట్ట, సికింద్రాబాద్-500003 మరియు **హామీదారుల పేర్లు : 1) శ్రీ జైన్ హితేష్ రమేష్ కుమార్**, డోర్ నెం.2-3-450, ఫ్లాట్ నెం.303, బ్లాక్ నెం.బి, శ్రీ సాయి రెసిడెన్సీ, నల్లగుట్ట, సికింద్రాబాద్-500003, **2) శ్రీ రమేష్ కుమార్ ఒటర్మల్ జైన్**, డోర్ నెం.2-3-450, ఫ్లాట్ నెం.303, బ్లాక్ నెం.బి, శ్రీ సాయి రెసిడెన్సీ, నల్లగుట్ట, సికింద్రాబాద్-500003 వారిని నోటీను **తేది.14-03-2018లో** తెలిపిన బకాయి సొమ్ము **రూ.34,40,87,998.19 పై.** (అక్షరాల ముప్పై నాలుగు కోట్ల నలభై లక్షల ఎనభై ఏడు వేల తొమ్మిది వందల తొంభై ఎనిమిది రూపాయల పంతొమ్మిది పైసలు మాత్రమే) + **తేది.01-03-2018** నుండి వర్తించు వడ్డీతో కలిపి నోటీను ముట్టిన 60 రోజులలోపుగా చెల్లించవలసినదిగా **తేది.14-03-2018న** డిమాండు నోటీసు జారీ చేయబడినది.

బకాయి సొమ్ము చెల్లించుటలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ **తేది.03-10-2018న** దిగువ ఉదహరించబడిన ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనదని బకాయిదారునికి మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తులకు సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదనీ, ఎటువంటి లావాదేవీలైనా **తేది.31-08-2018** నాటికి చెల్లించవలసిన **రూ.37,42,19,785.19 పై.** (అక్షరాల ముప్పై ఏడు కోట్ల నలభై రెండు లక్షల పంతొమ్మిది వేల ఏడు వందల ఎనభై ఐదు రూపాయల పంతొమ్మిది పైసలు మాత్రమే) మరియు వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి **ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, హైదరాబాద్** వారి ఛార్జికి లోబడి ఉంటాయని ఇందుమూలంగా ముఖ్యముగా ఋణగ్రహీతలు / హామీదారులు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించటమైనది.

SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడముకై శ్రద్ధ వహించవలెను.

ఋణగ్రహీత తనఖా పెట్టిన ఆస్తుల వివరములు

ఆస్తి నెం.1 : గుంటూరు మండలం, గుంటూరు కార్పొరేషన్, నల్లపాడు, ఇస్కాన్ టెంపుల్ దగ్గర, డోర్ నెం.26-41-103/6 సమీపంలో డి.నెం.78లోని 3379 చ.గజాల నివాస భూమి మెస్సర్స్ విర్చ్యు మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ హితేష్ రమేష్ జైన్ గారి పేరున గలదు. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.2238/2014 ప్రకారం) **హద్దులు: ఉత్తరం:** పూనూరు లక్ష్మీ ప్రసన్న & ఇతరుల ఆస్తి, **దక్షిణం :** మెట్టు సాంబశివ రెడ్డి గారి ఆస్తి, **తూర్పు :** మెట్టు శ్రీ మల్లిఖార్జున రెడ్డి గారి ఆస్తి, **పడమర : 40 అ**డుగుల వెడల్పు రోడ్డు.

ఆస్తి నెం.2 : గుంటూరు మండలం, గుంటూరు కార్పొరేషన్, నల్లపాడు, ఇస్కాన్ టెంపుల్ దగ్గర, డోర్ నెం.26-41-103/6 సమీపంలో డి.నెం.78లోని 3379 చ.గజాల నివాస భూమి మెస్సర్స్ విర్చ్యు మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ హితేష్ రమేష్ జైన్ గారి పేరున గలదు. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.2237/2014 ప్రకారం) **హద్దులు: ఉత్తరం:** మెట్టు సుధాకర్ రెడ్డి గారి ఆస్తి, **దక్షిణం :** ఇతరుల ఆస్తి, **తూర్పు :** మెట్టు శ్రీ మల్లిఖార్జున రెడ్డి గారి ఆస్తి, **పడమర : 40 అ**డుగుల వెడల్పు రోడ్డు.

తేది : 05-10-2018 — అధీకృత అధికారి
స్థలం : హైదరాబాద్ — ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

ఐక్యంగా పోరాడుదాం

- నేడు గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల కలెక్టరేట్ల వద్ద ధర్నాను జయప్రదం చేయండి: సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమ్మె సందర్భంగా వేతనం రూ:8,500కు తగ్గకుండా చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో వెంటనే జీవోను విడుదల చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు పాలడుగు భాస్కర్, ప్రధాన కార్యదర్శి ఐ.శ్రీపతిరావు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. దీంతో వేతనం పెంచుతూ ప్రభుత్వం ప్రకటించింది కాబట్టి సమ్మె విరమించండి, మాది బాధ్యత అంటూ జిల్లా కలెక్టర్లు, డీపీఓలు సమ్మె టెంట్ల వద్దకు వచ్చి ప్రకటించారని గుర్తు చేశారు. మాటలు కాకుండా రాతపూర్వక ఉత్తర్వులు జారీ చేస్తే గానీ సమ్మె ప్రసక్తే లేదని అప్పట్లోనే స్పష్టం చేశామన్నారు. కానీ కొందరు ఉద్యమ ద్రోహులు సమ్మెను విచ్ఛిన్నం చేయడంతో అనివార్యంగా సమ్మెను విరమించాల్సి వచ్చిందని తెలియజేశారు. ఓడ దిగాక బోడి మల్లయ్య అన్న చందంగా అనుమానించినట్టుగానే ఎలాంటి జీఓలు ఇవ్వకుండా, హామీలు అమలు చేయకుండా ద్రోహం చేసిన కేసీఆర్, టీఆర్ఎస్ ప్రభుత్వం పారిపోయిందని విమర్శించారు. అతని కంటే ఘనుడు ఆచంట మల్లన్న అన్నట్టుగా అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని చెప్పారు.

ఈనేథ్యంలో ప్రభుత్వ ద్రోహం, అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఇచ్చిన హామీ మేరకు రూ. 8,500 వేతన చెల్లింపు జీఓను వెంటనే విడుదల చేయాలని, సమ్మె విరమణ అనంతరం సమ్మె కాలపు పనిని మనమే పూర్తి చేసినందున గతంలో చెల్లించిన విధంగా సమ్మె కాలపు వేతనం చెల్లించేందుకు ఉత్తర్వులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నాలో గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

సింగరేణి బొగ్గుబావుల
పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

- ముఖ్యమంత్రికి టీపీఆర్‌పీఏ బహిరంగ వినతిపత్రం

హైదరాబాద్ : సింగరేణి బొగ్గు బావుల పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ. 8,000లు ఇవ్వాలని, ఉచితవైద్యం కల్పించాలని, వారి ఇతర సమస్యలు పరి ష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టీపీఆర్‌పీఏ) డిమాండ్ చేసింది. గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరు తూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు టీపీఆర్‌పీఏ బహిరంగ విజ్ఞాపన చేశారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ రాష్ట్ర సంఘం ప్రధాన కా ర్యదర్శి ఎం.ఎన్.రెడ్డి, ఉపాధ్యక్షులు ఎఆర్‌కె చౌదరి విజ్ఞాపన పత్రాన్ని వి డుదల చేశారు. బొగ్గు పెన్షనర్ల కోర్కెలు పలుసార్లు ముఖ్యమంత్రి దృష్టికి తీ సుకెళ్ళామనీ, కాగా, ఈ ఏడాది ఫిబ్రవరి 27న శ్రీరాంపూర్‌లో జరిగిన బహి రంగసభలో సింగరేణి బొగ్గు పెన్షనర్లకు ఉచిత వైద్య సదుపాయాలు కల్పిస్తామనీ, కనీస పెన్షన్ రూ. 8,000 ఇప్పిస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఈ బహిరంగ ప్రకటన బొగ్గు పె న్షనుదారుల్లో సంతోషాన్ని నింపిందనీ, కానీ, అవి అమలులోకి రాలేదని తె లిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల ఉల్లంఘనను నిరసిస్తూ పలు విజ్ఞా పనలు పంపామనీ, విజ్ఞాపనల కొన సాగింపుగా బొగ్గు బావుల పెన్షనర్లు కొత్తగూడెం, సింగరేణి కాలరీస్ కా ర్యాలయం ముందు ఈ నెల 26 నుంచి నిరవధిక ధర్నాలు చేపడుతున్నట్టు ఎం.ఎన్.రెడ్డి, ఎఆర్‌కె చౌదరి తెలిపారు. అతి తక్కువ పెన్షన్ పొందుతున్న వీరికి తెల్లరేషన్ కార్డులు మంజూరు చేయాలనీ, ప్రభుత్వం కల్పిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వసతిని కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు, ఆర్టీసీ పెన్షనర్లకు దహన సంస్కారాలకు అందిస్తున్న రూ. 20 వేలను బొగ్గు పెన్షనర్లకు కూడా వర్తింపచేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

KAVERI SEED COMPANY LIMITED

రిజిస్టర్డు ఆఫీసు: 513-బి, 5వ అంతస్తు, మినర్వా కాంప్లెక్స్, ఎస్.డి.రోడ్, సికింద్రాబాద్-500003, తెలంగాణ.
Tel: +91 40-27721457 / 27842398 Fax: +91 40-27811237 Email: cs@kaveriseeds.in
CIN: L01120TG1986PLC006728 www.kaveriseeds.in

ఒరిజినల్ షేర్ సర్టిఫికేట్స్ పోయినవి/ తప్పిపోయినవి వాటి స్థానంలో డూప్లికేట్ షేర్ సర్టిఫికేట్స్ జారీ

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీచే జారీచేయబడిన దిగువ షేర్ సర్టిఫికేట్స్ పోయినవి/ తప్పిపోయినవిగా ఫిర్యాదు చేయబడినది మరియు డూప్లికేట్ షేర్ సర్టిఫికేట్స్ జారీచేయుట కొరకు రిజిస్టర్డు హోల్డర్స్ కంపెనీకి దరఖాస్తుచేసుకొన్నారు:

ఫోలియో నం.	వాటాదారు(ల) పేరు	వరుస సంఖ్య	సర్టిఫికేట్ నం.	వాటాల సంఖ్య	రిమార్కులు
U000045	ఎం. ఉదయ్య కుమార్	003601-028600	08	25000	ముఖ విలువ రూ.2/- చొన

పై షేర్ సర్టిఫికేట్స్ ను కొనుగోలుచేయుట లేదా వాటితో ఏ విధమైన లావాదేవీలుచేయుట పై ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది. సదరు షేర్ సర్టిఫికేట్స్‌కు సంబంధించి ఎవరైనా వ్యక్తి(లు) ఏవేని క్లెయిం(లు) కలిగియున్న, అట్టి క్లెయిం(ల)ను ఈ ప్రకటన ప్రచురిత 15 రోజుల్లోగా పైన ఇవ్వబడిన చిరునామా వద్ద కంపెనీకి దాని రిజిస్ట్రారు ఆఫీసు లాడ్జ్‌చేయవచ్చును, ఆ తరువాత ఏ విధమైన క్లెయిం పరిగణించబడదు మరియు పైన పేర్కొన్న పోగొట్టుకోబడిన/ తప్పిపోయిన షేర్ సర్టిఫికేట్(ల) స్థానంలో షేర్‌హోల్డర్స్‌కు రూ.2/-ల చొప్పున ముఖ విలువతో షేర్ సర్టిఫికేట్స్ పంపిణీచేయబడును.

పైన చెప్పిన ఈక్విటీ వాటాల కొరకు డూప్లికేట్ షేర్ సర్టిఫికేట్(ల) జారీచేయబడిన తరువాత వచ్చిన ఏవేని క్లెయింలు లేదా దాని ద్వారా సంభవించు ఏవేని నష్టాలకు కంపెనీ ఎవరికీ చెల్లించదు.

For Kaveri Seed Company Limited
సం/-
ప్రదేశం: హైదరాబాద్ — సి. మిథున్‌చంద్
తేది: 04.10.2018 — పూర్తికాలపు డైరెక్టరు

తెలంగాణ ఓటర్ల జాబితాపై సుప్రీం ఆదేశాలు

- స్టే విధించే అధికారం హైకోర్టుదేనని వ్యాఖ్య

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ ఓటర్ల జాబితా అంశంపై హైకోర్టుకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలిచ్చింది. జాబితాలో అవకతవకలపై శుక్రవారం విచారణ చేపట్టాలని హైకోర్టుకు సూచించింది. అవకతవకలు ఉన్నట్టు పరిగణిస్తే తుది జాబితా గడువును పొడిగించవచ్చని చెప్పింది. అంతకుముందు వాదనలు వినిపించిన పిటిషనర్ తరపు న్యాయవాది ఓటర్ల జాబితా నుంచి భారీగా ఓట్లు తొలగించారని విన్నవించారు. అంతేగాక ముందస్తు ఎన్నికలు రావడం వల్ల పెద్ద ఎత్తున యువత ఓటుహక్కును కోల్పోతుందని తెలిపారు. వాదనలు అనంతరం విచారణ చేపట్టాలని హైకోర్టును అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది తెలంగాణలో ఎన్నికల నిర్వహణపై స్టే విధించే అధికారం హైకోర్టుకు ఉందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. తెలంగాణ ముందస్తు ఎన్నికలపై దాఖలైన పిటిషన్లపై అత్యున్నత న్యాయస్థానం గురువారం విచారణ జరిపింది. తెలంగాణలో ముందస్తు ఎన్నికలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లు అన్నింటిపై శుక్రవారం విచారణ చేపట్టాలని హైకోర్టును ఆదేశించింది. తెలంగాణలో బోగస్ ఓట్లు ఎక్కువగా ఉన్నాయని, వాటిని సరిచేయకుండా ఎన్నికలకు వెళ్లడం సరికాదంటూ కాంగ్రెస్ నేత మర్రి శశిధర్‌రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సిక్రి ధర్మాసనం విచారణ జరిపింది. శశిధర్‌రెడ్డి తరపున అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన ధర్మాసనం హైకోర్టుకు వెళ్లాలని సూచించింది. మరో వైపు తెలంగాణలో జరిగే ఎన్నికల్లో 2018, జనవరి నాటికి 18 ఏళ్లు నిండిన వారే ఓటుహక్కు వినియోగించుకోవాలని ఈసీ చేసిన ప్రకటనపై శశాంక్‌రెడ్డి సుప్రీంలో పిటిషన్ వేశారు. ఈ నిర్ణయం వల్ల సుమారు 20 లక్షల మంది యువత ఓటుహక్కు కోల్పోయే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. దీనిపైనా వాదనలు విన్న సుప్రీంకోర్టు.. ఇదే అంశంపై నాలుగు పిటిషన్లు హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున వీటినీ వాటితో పాటు విచారించాలని హైకోర్టును ఆదేశించింది.

Union Bank of India (A Govt. of India Undertaking) — **హిమాయత్‌నగర్ బ్రాంచ్** డోర్ నం.3-5-919 నుండి 925, బాలాజీ ఆర్కేడ్, మెయిన్ రోడ్, హిమాయత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ.

డిమాండ్ నోటీసు

(1) శ్రీ పి.రాంభూపాల్ రెడ్డి, ఇ.నం.49-218, ఫ్లాట్ నం.3, సర్వే నం.128/2, ఫేజ్-1, పద్మానగర్ కాలనీ, కుత్బుల్లాపూర్ మండలం& మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా. (2) శ్రీ. పరపాటకం అనంత లక్ష్మి, ఇ.నం.49-218, ఫ్లాట్ నం.3, సర్వే నం.128/2, ఫేజ్-1, పద్మానగర్ కాలనీ, కుత్బుల్లాపూర్ మండలం& మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా. (3) శ్రీ. శ్రీకాంత్ రెడ్డి పరపాటం, ఇ.నం.49-218, ఫ్లాట్ నం.3, సర్వే నం.128/2, ఫేజ్-1, పద్మానగర్ కాలనీ, కుత్బుల్లాపూర్ మండలం& మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా.

విషయం: ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టన్ నోటీసు- మాతో మీకు మంజూరుచేసిన రుణ సదుపాయాలకు సంబంధించి- ఎన్‌పిఏగా వర్గీకరించబడినది

మీకు తెలియజేయునది ఏమనగా, బకాయిలు/వడ్డీలను తిరిగిచెల్లించుటలో మీ డిఫాల్టను అనుసరించి మా హిమాయత్‌నగర్ బ్రాంచ్ వద్ద ఉన్న మీ రుణ ఖాతా **31.05.2018న** ఎన్‌పిఏ ఖాతాగా వర్గీకరించబడినది. దిగువ పేర్కొనబడిన స్థిరాస్తి తాకట్టు ద్వారా బాకీలు హామీ చూపబడినవి. రుణ ఖాతాలలో బాకీయున్న వివరాలు దిగువ విధంగా. **(31.05.2018నాటికి)**

పరిమితి స్వభావం	పరిమితి (రూ.లక్షల్లో)	బాకీయున్న మొత్తం (రూ.లక్షల్లో)
యూనియన్ మార్ట్‌గేజ్	25.00	22.12

మా పదే పదే డిమాండులకు కూడా మీరు మీ ఖాతాలోని బాకీపడిన మొత్తాలకుగాను ఏలాంటి చెల్లించలేదు/మీ బాకీలను చెల్లించలేదు.

ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా మీ ద్వారా నిర్వహించబడిన రుణ పత్రాల యొక్క నియమాల ప్రకారం పూర్తి మొత్తంలో మీరు మీ బాకీలను నెలవారి వడ్డీతో కాంట్రాక్చువల్ రేటులతోపాటు మొత్తం **రూ.22,11,834/-** (రూపాయలు ఇరవై రెండు లక్షల పదకొండు వేల ఎనిమిది వందల ముప్పై నాలుగు మాత్రమే)ల మొత్తంను చెల్లించుటకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2)లోని నియమాలను అనుసరించి ఇందుమూలంగా మిమ్మల్ని కోరబడుచున్నది, విఫలం చెందిన విషయంలో, మేము సదరు చట్టం క్రింద ఇవ్వబడిన ఏదేని లేదా అన్ని అధికారాలను అనుసరించి బ్యాంకు పేరున మీ ద్వారా క్రియేట్ చేయబడిన దిగువ సెక్యూరిటీస్‌లపై చర్యలు చేపట్టబడుతాయి.

ఆస్తుల యొక్క ఇవిం-సెక్యూరిటీ యొక్క వివరాలు & సరిహద్దులు: ఇ.నం.49-218, ఫ్లాట్ నం.3, సర్వే నం.128/2, ఫేజ్-1, పద్మానగర్ కాలనీ, కుత్బుల్లాపూర్ మండలం& మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా వద్దగల ఇంటి యొక్క ఇవిం. **తూర్పు:** 8' లేన్ & ఫ్లాట్ నం.4, **పడమర:** ఫ్లాట్ నం.2పైగల ఇల్లు, **ఉత్తరం:** 15' రోడ్డు & ఇండ్లు, **దక్షిణం:** ఫ్లాట్ నం.3 & టెంపుల్.

1) ఒకవేళ మీరు 60 రోజుల్లోగా బాకీలను చెల్లించుటలో విఫలం చెందిన మరియు ఈ చట్టం క్రింద బ్యాంకు అన్ని చర్యలను తీసుకొన్నచో మరియు సెక్యూర్డ్ అసెట్స్ యొక్క అమ్మకపు ప్రక్రియతో పూర్తిగా సంతృప్తి చెందనిచో, మేము మీ నుండి మిగతా మొత్తంను రికవరీ చేయుట కొరకు న్యాయస్థానం/ డెట్ రికవరీ ట్రిబ్యునల్‌లో మీపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి అని దయచేసి గమనించగలరు.

2) చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం మీరు గమనించాల్సిందిగా కోరునది ఏమనగా, ఈ నోటీసు స్వీకరణ తదుపరి మీరు బ్యాంకు వ్రాతపూర్వక అనుమతి లేకుండా వ్యాపారం యొక్క సాధారణ కోర్సులో మినహా పై సెక్యూరిటీతో వ్యవహరించుట లేదా విక్రయించుట నుండి నిషేధింపబడుతు/నియంత్రింప బడతారు. ఏవేని ఈ నియమాలను అతిక్రమించినట్లైతే దానిపై కఠినమైన చర్యలు ఉంటాయని కూడా దయచేసి గమనించగలరు.

తేది: 13.06.2018, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రజాకోర్టులో కేసీఆర్‌కు శిక్ష తప్పదు

- టీడీపీ అధ్యక్షులు ఎల్.రమణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రజా కోర్టులో కేసీఆర్‌కు శిక్ష తప్పదని తెలుగుదేశం తెలంగాణ శాఖ అధ్యక్షులు ఎల్.రమణ అన్నారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. బుధవారం నిజామాబాద్ సభలో టీడీపీ, చంద్రబాబుపై కేసీఆర్ చేసిన విమర్శలను ఖండించారు. టీడీపీ-కాంగ్రెస్ పొత్తును వ్యతిరేకిస్తున్న కేసీఆర్, 2009లో టీడీపీతో పొత్తు పెట్టుకోలేదా అని ప్రశ్నించారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కేసీఆర్ అప్పులపాలు చేశారని విమర్శించారు. కేసీఆర్ కుటుంబ పాలన నుంచి తెలంగాణ రాష్ట్రానికి విముక్తి కల్పించాలన్న లక్ష్యంతోనే మహా కూటమిలో చేరినట్టు తెలిపారు. కేసీఆర్‌కు ఓటేస్తే బీజేపీకి వేసినట్టేనని ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. ప్రజాధనంతో ప్రగతిభవన్‌లో కేసీఆర్ కుటుంబం విలాసవంతమైన జీవితం గడుపు తున్నదని రమణ ఆరోపించారు. పరిపాలనలో సీఎం కేసీఆర్‌ను హైకోర్టు 46 సార్లు మొట్టికాయలు వేసిందని తెలిపారు. టీడీపీకి 0.1, 0.2 శాతం ఓటింగ్ లేదన్న కేసీఆర్‌కు ఎందుకు చెమటలు పడుతున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. విలేకర్ల సమావేశంలో టీడీపీ సీనియర్ నాయకులు మండవ వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఓయూలో
విద్యార్థిసంఘం నాయకుడి ఆత్మహత్యాయత్నం

- అడ్డుకున్న పోలీసులు
- పంచాయతీ సెక్రెటరీ పరీక్ష వాయిదా వేయాలనిడిమాండ్

నవతెలంగాణ - ఉస్మానియా యూనివర్సిటీ

ఈనెల 10న జరగనున్న జూనియర్ పంచాయతీ సెక్రెటరీ పరీక్షను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ గురువారం హైదరాబాద్‌లో ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట విద్యార్థి జనసమితి రాష్ట్ర నేత ఒరుగంటి కృష్ణ ఆత్మహత్యాయత్నం చేశాడు. పెట్రోలు పోసుకున్న అతన్ని గమనించిన పోలీసులు వెంటనే అడ్డుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఒరుగంటి కృష్ణ మాట్లాడుతూ.. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ నిరంకుశ పాలన సాగుతోందని, నిరుద్యోగులు, యువత నిత్యం మానసిక వేదనకు గురవుతున్నారని అన్నారు. అక్టోబర్ 10న ఒకేరోజు ఆర్ఆర్‌బీ, పంచాయతీ సెక్రెటరీ ఉద్యోగాలకు పరీక్షలు ఉన్నందున

పంచాయతీ సెక్రెటరీ పరీక్ష వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. ప్రతి విద్యార్థి పరీక్షలు రాసి ఏదో ఒక జాబు పొందాలని అనుకుంటారని, ఇలాంటి పరిస్థితుల్లో ఒకే రోజు రెండు పరీక్షలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. దీనిపై గవర్నర్ వెంటనే స్పందించాలని కోరారు. ఒకే రోజు 2 పరీక్షలు పెట్టిన మూర్ఖుడు కేసీఆర్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో టీఆర్ఎస్‌ను ఓడిస్తేనే యువత బతుకులు బాగుపడతాయన్నారు.

ఆయుర్వేద వైద్యంలో పరిశోధనలు పెరగాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆయుర్వేద వైద్యంలో పరిశోధనలు పెరగాల్సిన అవసరం ఉందని డాక్టర్ బీఆర్కే ఆయుర్వేద వైద్య కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. వైద్యనాథ్ అన్నారు. అంతరించిపోతున్న సంస్కృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆయుర్వేద పంచకర్మ వైద్యంలో ఎంతో పేరు పొందిన ప్రొఫెష్ కోర్ ఆయుర్వేద ఈసీ ఏడో క్లినిక్‌ను మంగళవారం హైదరాబాద్, జూబ్లీహిల్స్‌లో ఏర్పాటు చేసిన బ్రాంచ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సుప్రియ పాలెం శ్రీకాంతరెడ్డి, ప్రణామ్ ఆస్పత్రి ఎండీ డాక్టర్ శ్రీకాంత్, ట్రావెన్ కోర్ ఆయుర్వేద ప్రాక్టీస్ అండ్ గవర్నెన్స్ హెడ్ డాక్టర్ స్మిత, ప్రగ్యా శ్రీ వాత్సవ, నల్లగండ్ల హుడా కాలనీ అధ్యక్షులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఇటీవల హైదరాబాద్‌లోని



మదీనాగూడ బ్రాంచకు తొలిసారిగా రాష్ట్రంలో నేషనల్ అక్రిడేషన్ బోర్డ్ ఫర్ హస్పిటల్స్ అండ్ హెల్త్ ప్రొవైడర్స్ (ఎన్ఏబీహెచ్) గుర్తింపు లభించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో పంచకర్మ క్లినిక్లను నిర్వహిస్తున్న ట్రావెన్ కోర్ పంచకర్మ క్లినిక్కుల్లో నిర్వహిస్తున్న వైద్య చికిత్సలు, వాణ్యతా ప్రమాణాలు, రక్షణ పరంగా తీసుకుంటున్న చర్యలను పరిశీలించి ఈ గుర్తింపు అందించారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఎన్ఏబీహెచ్ అందించిన ఈ సర్టిఫికెటు ఇటీవల ట్రావెన్‌కోర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అంజనీకుమార్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు తాము అందిస్తున్న నాణ్యమైన వైద్యానికి ఈ గుర్తింపు లభించడం తమ బాధ్యతలను మరింత పెంచిందన్నారు. ప్రస్తుతం తమ సంస్థ అలెప్పీ, బెంగళూరు, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్‌లోని మదీనాగూడ, గచ్చిబౌలి, సైనికపురిలో కేంద్రాలను నిర్వహిస్తోందని వెల్లడించారు. పని ఒత్తిడి, పెయిన్ మేనేజ్‌మెంట్, అధిక బరువు నియంత్రణ, గైనకాలజీ సమస్యలతో పాటు మారరక్ష, వామనం, విరేచరం, వాస్తే, నాప్యం, రక్తమోక్షవం తదితర సేవలను అందిస్తున్నట్టు చెప్పారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సీజ్‌చేసిన కారు యొక్క ఇ-వేలం

అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (20945) ఆర్‌టిసి × రోడ్స్, చిక్కడపల్లి, హైదరాబాద్

మా ఋణగ్రహీత యొక్క దిగువ పేర్కొన్న కారు "ఎక్కడ ఉన్నది అది అక్కడ అలాగే ప్రాతిపదికన" ఇ-వేలం కొరకు ఇ-కొటేషన్లు ఆహ్వానించబడుచున్నవి. ఇఎంఐ చెల్లించుటలో ఋణగ్రహీత డిఫాల్టయ్యెందారు. బ్యాంకు కారును సీజ్‌చేసింది మరియు దానిని **25.10.2018న ఆన్‌లైన్** వేలం వేయబడుతుంది.

క్ర. సం.	ఋణగ్రహీత పేరు ఖాతా నంబరు	కారు వివరాలు, రిజిస్ట్రేషన్ సం., మోడల్/ నడిచిన కి.మీ.లు	రిజర్వు ధర & ధరావత్తు	వేలం సమయం	కారు వివరాల కొరకు సంప్రదించాల్సిన సం.
A	B	C	D	E	F
1	శ్రీమతి సుజాత కుసుగుంట్ల A/C.No. 62188732358	Toyota Fortuner (AP10AY0001) SUPER WHITE BSIV 2011, 179844 kms	Rs. 7,50,000/- Rs. 75,000/-	12:00 Noon to 12:30PM	7799781777

ఇ-వేలం యొక్క నియమాలు & నిబంధనలు దిగువ విధంగా: 1) ఇ-వేలం అనునది "ఎక్కడ ఉన్నది అది అక్కడ అలాగే ప్రాతిపదికన" నిర్వహించబడును మరియు "ఆన్ లైన్" నిర్వహించబడును. వేలం బ్యాంకు యొక్క ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఐటిఎల్) (ఆక్షన్ టైగర్) ఇమెయిల్ ఐడి: bhaskar@auctiontiger.net, ద్వారా ఫోన్ నం.లు 079-40230825/826/827/816 నుండి 824, మరియు (శ్రీ భాస్కర్- 8341410158) వెబ్ పోర్టల్ వద్ద https://sbi.auctiontiger.net వద్ద నిర్వహించబడుతుంది. నియమనిబంధనల వివరాలు మరియు బిడ్ ఫారం కొరకు దయచేసి వెబ్‌సైటును దర్శించండి. డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం అమ్మకం యొక్క సాధారణ నియమనిబంధనలు వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంటాయి. ఎ) https://sbi.auctiontiger.net. బి) https://www.sbi.co.in. 2) కాలం (సి)లో పైన సూచించిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించిన వివరాలు క్రింది సంతకందారుకు ఉన్నంత సమాచారం మరియు పరిజ్ఞానం మేరకు చూపబడినవి. సదరు వివరాలలో ఏవేని లోపాలు, తప్పుఒప్పులకు ఎవరుకూడా బాధ్యులు కారు. చట్టబద్ధ సంస్థలకు (ఏవేని ఉన్న) బకాయిపడిన మరియు రుణఖాతాలో సెక్యూర్డ్ అసెట్ విక్రయించబడుతాయని ఆసక్తి బిడ్డరుదారు(లు)/కొనుగోలుదారు(లు) ఇందుమూలంగా గుర్తించగలరు మరియు టెండర్లు దాఖలుచేయుటకు ముందు పై వాటికి సంబంధించి మరియు పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించిన ఇతర సంబంధిత వివరాలతో వారి స్వంత ఆసక్తితో వాంతటవారు సంతృప్తిచెందవలసిందిగా కోరబడుచున్నది. 3) రిజర్వు ధరలో కాలం డి లో పైన పేర్కొన్నట్లు ధరావత్తును 24.10.2018న లేదా ముందుగా సా.5గం.లకు ముందు అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏఆర్ఎం శాఖ (ధరావత్తు ఖాతా), హైదరాబాద్, ఐఎఫ్ఎస్‌సి కోడ్:SBIN0020064, దిగువ ఖాతా నం.37702832961లో ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా కాని రిజర్వు ధర యొక్క 10% ను ధరావత్తు డిపాజిట్ చేయుటకు ఆసక్తిగల కొనుగోలుదారులు/బిడ్డరుదారుల ద్వారా చెల్లించవలసిందిగా కోరబడుచున్నది. 4) అమ్మకం అనునది బ్యాంకు ద్వారా నిర్ధేశించిన రూల్స్/నియమాల ప్రాతిపదికన ఉంటుంది, మరియు ఏ కారణం చూపకుండా ఏదేని / అన్ని ఆఫర్లను ఆమోదించు లేదా తిరస్కరించు అధికారాలు కలిగియుంటారు. 5) పూర్తి బిడ్ మొత్తాల చెల్లింపు తరువాత ఆర్‌టిఓ లో కొత్త ఆర్‌సి కొరకు దరఖాస్తుచేసుకొనుట ద్వారా సమయంలోగా గెలుపొందిన బిడ్డరుదారుకు ఆర్‌సి సమకూర్చబడును. అయితే వెంటనే అమ్మకం ధృవీకరణ పత్రం సమకూర్చబడుతుంది. 6) కారు 22.10.2018 నుండి 24.10.2018 వరకు ఎస్‌బిఐ, అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, ఆర్‌టిసి "×" రోడ్స్, చిక్కడపల్లి, హైదరాబాద్ వద్ద ప్రదర్శనకు ఉంచబడుతుంది. 7) బిడ్ పెంపుదల రూ.5000/-లు ఉంటుంది. 8) వేలం కాలవ్యవధి ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో అర గంట ఉంటుంది. 9) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, ఆర్‌టిసి "×8 రోడ్స్, చిక్కడపల్లి, హైదరాబాద్ వారికి పాల్గొను అభ్యర్థన/కెవైసి పత్రాలు/ధరావత్తు చెల్లింపుల రుజువు మొ.వాటి దాఖలు/ అప్‌లోడింగ్ కొరకు తేది మరియు సమయం 24.10.2018న లేదా ముందుగా సా.5గం.లకు ముందు. 10) బ్యాంకు ఏ కారణం చూపకుండానే ఏదేని / అన్ని ఆఫర్లను ఆమోదించు లేదా తిరస్కరించు అధికారాలు కలిగియుంటుంది. 11) తదుపరి వివరాలు మరియు కార్లు పరిశీలన కొరకు సంప్రదించండి: తిరుమల ఫైనాన్షియల్ సర్వీసెస్ & రికవరీ ఏజెన్సీ, ఫోన్ నం.9959416251, 9948739933.

తేది: 04.10.2018 — అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ — స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

LIC HFL — ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

నం. 201, 2వ అంతస్తు, క్రిష్ సెన్సార్, హై-టెక్ సిటీ మెయిన్ రోడ్, మధాపూర్, హైదరాబాద్-500 081, 040-40052223, 64542312

స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) క్రింద స్థిరాస్తి)

ఏదైతే, క్రింది సంతకందారు ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, మధాపూర్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలతో దిగువ రుణగ్రహీతలు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా వారి పేర్లకు ఎదురుగా పేర్కొనబడిన మొత్తాలను మరియు తదుపరి వడ్డీ/ఖర్చులతోసహా తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేశారు.

1.రుణగ్రహీత పేరు: శ్రీ. వి కిరణ్ కుమార్, ఖాతా నం.710100006272, డిమాండ్ నోటీసు తేది: 08.06.2018, బాకీపడిన రుణ మొత్తం: 28.11.2017 నాటికి **రూ.15,23,213.22** (రూపాయలు పదిహేను లక్షల ఇరవైమూడు వేల రెండు వందల పదమూడు మరియు ఇరవై రెండు పైసలు మాత్రమే) + 29.11.2017 నుండి వడ్డీ, వ్యయాలు & ఖర్చులు. **స్థిరాస్తి వివరణ:** దిగువ సరిహద్దులలో తుర్కపల్లి గ్రామం, మల్కాజిగిరి మండలం, రంగారెడ్డి జిల్లా (ఇప్పుడు జీహెచ్ఎంసి లిమిట్ అల్వాల్ సర్కిల్ పరిధి) వద్దగల సర్వే నం.లు 53, 54 (పి), 55 మరియు 56(పి)లోని ఎక 7.20గుంటల పూర్తి విస్తీర్ణంకుగాను 53చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థలభాగంతోపాటుగా సెల్లార్‌లో ఉమ్మడి ఏరియాలో మరియు ఒక కార్ పార్కింగ్ స్పేస్‌తోసహా 1140చ.అ.ల బిల్టప్ ఏరియాతో "అర్క్ హోమ్స్" కాంప్లెక్స్‌లో మ్యారిగోల్డ్ (బ్లాక్ జి), నాల్గవ అంతస్తులోని నివాసిత ఫ్లాట్ నం.408 మొత్తం భాగం. ఫ్లాట్ యొక్క సరిహద్దులు: ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్ 7 ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై. ఫ్లాట్ యొక్క సరిహద్దులు: ఉత్తరం: సర్వే నం.లు 54& 56లోని యజమాని స్థలం, దక్షిణం: జి. సురేందర్ రెడ్డి & ఇతరుల స్థలం, తూర్పు: ఎస్‌సిఆర్ రైల్వే స్థలం, పడమర: 50' వెడల్పు రోడు& సర్వే నం.52. **లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకున్న తేది: 29.09.2018**

2.రుణగ్రహీత పేరు: 1) శ్రీ. బాబు మాశెట్టి, 2) శ్రీమతి గోదావరి, 3) శ్రీ. సంజయ్, 4) శ్రీ. అభిషేక్, 5) శ్రీ. అజయ్, ఖాతా నం.17064041913, డిమాండ్ నోటీసు తేది: 19.01.2018, బాకీపడిన రుణ మొత్తం: 20.01.2018 నుండి వర్తించు తదుపరి వడ్డీతోసహా 19.01.2018 నాటికి **రూ.6,80,574.97** (రూపాయలు ఆరు లక్షల ఎనభైవేల ఐదు వందల డెబ్బై నాలుగు మరియు తొంభై ఏడు పైసలు మాత్రమే). **స్థిరాస్తి వివరణ:** (239.12)చ.మీ.లకు సమానమైన (286.00) చ.గ.ల పూర్తి విస్తీర్ణంతో భోకర్‌వాడి, ఘాన్సీబజార్, హైదరాబాద్-తెలంగాణ వద్దగల మున్సిపల్ నం.లు 21-7-589 మరియు 21-7-588/1 మరియు 2పైగల నివాసిత ఇంటి మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి ఇల్లు, దక్షిణం: లేన్, తూర్పు: ఇంటి నం.21-7-588/2, పడమర: డెడ్ లైన్ మరియు పొరుగువారి ఇల్లు. **లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకున్న తేది: 01.10.2018**

3. రుణగ్రహీత పేరు: శ్రీ. మోయినుద్దీన్ రియాజ్ సయ్యద్, ఖాతా నం.17064046702, డిమాండ్ నోటీసు తేది: 05.05.2018, బాకీపడిన రుణ మొత్తం: 06.05.2018 నుండి వర్తించు తదుపరి వడ్డీతోసహా 05.05.2018 నాటికి **రూ.17,73,711.50** (రూపాయలు పదిహేడు లక్షల డెబ్బైమూడువేల ఏడు వందల పదకొండు మరియు యాభై పైసలు మాత్రమే). **స్థిరాస్తి వివరణ:** సర్వర్‌నగర్, ఆసిఫ్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ వద్దగల 213.00చ.గ.ల లేదా 178.00చ.మీ.ల విస్తీర్ణపు సర్వే నం.1/8లోని ప్లాట్ నం.17పై మున్సిపల్ నం.13-1-1234/ఎ/36 కలిగిన నివాసిత ఇంటి మొత్తం భాగం మరియు సరిహద్దులు: **ఫ్లాట్ యొక్క సరిహద్దులు:** ఉత్తరం: 60-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: పొరుగువారి ఇల్లు, తూర్పు: ప్లాట్ నం.18, పడమర: ప్లాట్ నం.16. **లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకున్న తేది: 03.10.2018**

4. రుణగ్రహీత పేరు: శ్రీ వెంకట రామసాయి కృష్ణ వనపర్తి ఖాతా నం.712200003270, డిమాండ్ నోటీసు తేది: 24.06.2018, రుణ బకాయి మొత్తం: 25.06.2018 నుండి వర్తించు తదుపరి వడ్డీతోపాటు 24.06.2018 నాటికి **రూ.27,42,836.72** (రూపాయలు ఇరవై ఏడు లక్షల నలభై రెండు వేల ఎనిమిది వందల ముప్పై ఆరు మరియు డెబ్బై రెండు పైసలు మాత్రమే). **స్థిరాస్తి వివరణ:** పాత అల్వాల్, అల్వాల్ గ్రామం, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, అల్వాల్ సర్కిల్ పరిధిలో, అప్పుడు మల్కాజిగిరి మండలం, రంగారెడ్డి జిల్లా, ఇప్పుడు కొత్తగా ఏర్పాటైన అల్వాల్ మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వద్దగల 4612.00చ.గ.లకుగాను 39.00చ.గ.లు లేదా 32.60చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థలభాగంతోపాటు కార్ పార్కింగ్ స్పేస్ మరియు 1040.00 చ.అ.(బాల్కనీలు, లిఫ్ట్ గోడ, మెట్లు, ఉమ్మడి ఏరియాలతో కలిపి) విస్తీర్ణంతో సర్వే నం.72పార్ట్‌లో నం.లు 1-5-146, 1-5-146 & 1-5-147గల అవరణ భాగంలో "అక్షయ్ ఫార్చ్యూన్"గా పేరుగల భవనములో ఐదవ అంతస్తులోని నం.508గల ఫ్లాట్ మొత్తం మరియు సరిహద్దులు: **ఫ్లాట్ కొరకు సరిహద్దులు:** ఉత్తరం: ఫ్లాట్ నం.507, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్. **లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 29.09.2018.**

5. రుణగ్రహీత పేరు: శ్రీ ధర్మవరం చంద్రశేఖర్ & ధర్మవరం సర్వన్న ఖాతా నం.71010003478, డిమాండ్ నోటీసు తేది 04.07.2018, రుణ బకాయి మొత్తం: 05.07.2018 నుండి వర్తించు తదుపరి వడ్డీతోపాటు 04.07.2018 నాటికి **రూ.21,87,775.38** (రూపాయలు ఇరువై ఒక లక్షల ఎనభై ఏడు వేల ఏడు వందల డెబ్బై ఐదు మరియు ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే). **స్థిరాస్తి వివరణ:** ఆతవరిరిన అనుబంధ ప్లానులో ఎరుపురంగులో మార్కుచేయబడిన, రంగారెడ్డి జిల్లా, కీసర మండలం, రాంపల్లి గ్రామం వద్దగల సర్వే నం.లు 128, 129, 132, 133, 134, 135 & 136 యొక్క హౌసింగ్ పార్క్ "నీలగిరి హెరాన్స్"గా పేరుగల ప్రాజెక్ట్‌లో 1659చ.అ. పూర్తి విస్తీర్ణం కలిగియున్న, సుమారు 125చ.గ.ల విస్తీర్ణపు ప్లాట్ నం.40 పై ఇంటి మొత్తం భాగం మరియు సరిహద్దులు: **ఆస్తి కొరకు సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నం.41, దక్షిణం: ప్లాట్ నం.39, తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి స్థలము. **లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 29.09.2018.**

6. రుణగ్రహీత పేరు: శ్రీ ఎస్. శశిధర్ ఖాతా నం.17064047991, డిమాండ్ నోటీసు తేది 08.06.2018, రుణ బకాయి మొత్తం: 09.06.2018 నుండి వర్తించు తదుపరి వడ్డీతోపాటు 08.06.2018 నాటికి **రూ.13,81,631.35** (రూపాయలు పదమూడు లక్షల ఎనభై ఒక ఆరు వందల ముప్పై ఒకటి మరియు ముప్పై ఐదు పైసలు మాత్రమే). **స్థిరాస్తి వివరణ:** వాకర్స్ టౌన్, జమిస్తాన్‌పూర్, సికింద్రాబాద్ వద్దగల పార్కింగ్ అంతస్తులో కార్ పార్కింగ్‌తో 42చ.గ.ల విడదీయలేని భాగంతోపాటు 1086చ.అ.ల విస్తీర్ణం (ఉమ్మడి ఏరియాతో కలిపి)తో రెండవ అంతస్తులోని నివాసిత ఫ్లాట్ నం.201 మొత్తం మరియు సరిహద్దులు: **ఫ్లాట్ కొరకు సరిహద్దులు:** ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: కారిడార్, తూర్పు: ఓపెన్ టు స్కై& మెట్లు, పడమర: ఓపెన్ టు స్కై. **లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 29.09.2018.**

7. రుణగ్రహీత పేరు: శ్రీ డి. వేణుగోపాల్ ఖాతా నం.17064046212, డిమాండ్ నోటీసు తేది 14.05.2018, రుణ బకాయి మొత్తం: 15.05.2018 నుండి వర్తించు తదుపరి వడ్డీతోపాటు 14.05.2018 నాటికి **రూ.6,02,479.73** (రూపాయలు ఆరు లక్షల రెండు వేల నాలుగు వందల డెబ్బై తొమ్మిది మరియు డెబ్బై మూడు పైసలు మాత్రమే). **స్థిరాస్తి వివరణ:** రంగారెడ్డి జిల్లా, మల్కాజిగిరి మున్సిపాలిటీ పరిధిలో వెంకటేశ్వర నగర్ కాలనీ వద్దగల సర్వే నం.714 (పాత నం.668)లో ఉమ్మడి ఏరియాతో కలిపి, 750చ.అ.ల ఆర్‌సిసి యొక్క ఫ్లింత్ ఏరియాతో 761చ.గ.లకుగాను 23చ.గ.ల లేదా 18.22చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థలభాగంతో ఫ్లాట్ నం.లు 20,21&22 పై ఇ.నం.8-54/20,21&22 పై "సాయి కౌశిక్ క్యాజిల్" యొక్క మొదటి అంతస్తులోని ఫ్లాట్ నం.103 మొత్తం మరియు సరిహద్దులు: **ఫ్లాట్ కొరకు సరిహద్దులు:** ఉత్తరం: ఫ్లాట్ నం.104, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై. **లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 01.10.2018.**

పై రుణగ్రహీతలు మొత్తంను తిరిగిచెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువగల సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలతో పై పేర్కొన్న విధంగా లాంఛనప్రాయం స్వాధీనంలోకి తీసుకున్న తేదీలపై పై పేర్కొన్న వివరించిన ఆస్తులను స్వాధీనంలోకి తీసుకున్నారు. ప్రధానంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఏవేని లావాదేవీలు జరుపబడిన వారు **ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి రుణగ్రహీతల పేర్లకు ఎదురుగా పేర్కొన్న మొత్తం, దానిపై వెచ్చించిన వడ్డీతో తదుపరి వడ్డీ మరియు ఖర్చులతోసహా చెల్లించిన పిదపనే లావాదేవీలు జరుపవచ్చును.

తేది: 03.10.2018, — సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్. — ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్